ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.7.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలోని రావెన్‌షా విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవానికి హాజరవుతారు.
2. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈరోజు భూమికి తిరిగి చేరుకుంటారు.
3. చైనాలో ఈరోజు షాంఘై సహకార సంస్థ SCO విదేశాంగ మంత్రుల సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొంటారు.
4. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------

**PREZ - ODISHA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలోని రావెన్‌షా విశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవానికి హాజరవుతారు. కటక్‌లోని రావెన్‌షా బాలికల ఉన్నత పాఠశాల మూడు భవనాల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేస్తారు. 15వ శతాబ్దంలో జన్మించిన ఒడియా కవి, పండితుడు ఆదికవి సరళ దాస్ జన్మదిన వేడుకలకు రాష్ట్రపతి హాజరవుతారు. 2024 కళింగ రత్న అవార్డును ప్రదానం చేస్తారు. రాష్ట్రపతి ముర్ము ఒడిశా పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం ఢిల్లీకి తిరిగి వస్తారు.

**NSD**

**--------------------**

**AXIOM-4**

ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)లో 18 రోజులు గడిపిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈరోజు భూమికి తిరిగి చేరుకుంటారు. నిన్న అంతరిక్ష కక్ష్య లోని ప్రయోగశాల ISS నుండి స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ లో భూమికి దాదాపు 22 గంటల తిరుగు ప్రయాణం చేపట్టారు,ఈ మధ్యాహ్నం 3 గంటలకు USలోని కాలిఫోర్నియా తీరానికి చేరుకుంటారు. ISSలో ఉన్న సమయంలో శుక్లా ప్రత్యేకమైన ఏడు మైక్రోగ్రావిటీ ప్రయోగాలను నిర్వహించారు. ఇది భారత్ కు చెందిన అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానల అభివృద్ధిని, సామర్థ్యాలను తెలుపుతుంది. భవిష్యత్, దీర్ఘకాలిక అంతరిక్ష నివాసం కోసం కీలకమైన డేటాను రూపొందించడం ఈ ప్రయోగాల ముఖ్య ఉద్దేశం. అంతరిక్ష యాత్ర నిజంగా అద్భుతమైన ప్రయాణమని శుక్లా అభివర్ణించారు.

**NSD**

**--------------------**

**MANDAVIYA-MEETING**

కేంద్ర కార్మిక & ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ నిన్న న్యూఢిల్లీలో రాష్ట్ర కార్మిక మంత్రులు, రాష్ట్ర పరిశ్రమ మంత్రులతో దృశ్యమాధ్యమం ద్వారా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం (ELI) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గల పద్ధతులపై, సహకార వ్యూహాలను కనుగొనడంపై చర్చించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించే దిశలో PLI పథకం తర్వాత రెండవ దశగా ELI పథకం అమలవుతుందని చెప్పారు. పాత్రికేయుల సమావేశాలు, టెలివిజన్, రేడియో ఇంటర్వ్యూలు, ఇతర ప్రజా సంబంధాల వేదికల ద్వారా ఈ పథకాన్ని ప్రచారం చేయాలని మంత్రి రాష్ట్ర మంత్రులను కోరారు. అట్టడుగు స్థాయిలో సమగ్ర ప్రణాళిక, అవగాహన పెంపొందించడం కూడా ఎంతో అవసరమని మంత్రి చెప్పారు.

**NSD**

**--------------------**

**JAISHANKAR - SCO**

చైనాలోని టియాంజిన్ నగరంలో ఈరోజు జరిగే షాంఘై సహకార సంస్థ (SCO) విదేశాంగ మంత్రుల సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొంటారు. డాక్టర్ జైశంకర్ రెండు రోజుల చైనా పర్యటన నిమిత్తం నిన్న బీజింగ్ చేరుకున్నారు. ఈ సదస్సులో వివిధ రంగాలలో SCO సహకారం, ప్రాంతీయ, అంతర్జాతీయఅంశాలపై విదేశాంగ మంత్రులు అభిప్రాయాలు పంచుకుంటారు. SCOలో - భారత్, చైనా, రష్యా, ఇరాన్, కజకిస్తాన్, కిర్గిజ్స్తాన్, పాకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, బెలారస్  సభ్య దేశాలుగా ఉన్నాయి. చైనా SCOకు ప్రస్తుతం అధ్యక్ష బాధ్యత వహిస్తోంది. SCO విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా డాక్టర్ జైశంకర్ ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తారు.

డాక్టర్ జైశంకర్ నిన్న బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాణిజ్య ఆంక్షలు, ఆర్థిక సహకారానికి గల అడ్డంకుల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. కైలాష్ మానసరోవర్ యాత్ర పునఃప్రారంభం కోసం చైనా వైపు నుంచి అందించిన సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

**S/B-JAISHANKAR**

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

## AMIT SHAH-VIKAS PARISHAD

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మన దేశ గొప్ప వారసత్వాన్ని చూసి గర్వపడాలని, విధినిర్వహణను పెంపొందించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరుతున్నారని

ఆయన అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భారత్ వికాస్ పరిషత్ 63వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

**------------ BYTE AMIT SHAH ------------**

**NSD**

**-------------------**

**IMD - WEATHER**

రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి, రెడ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్‌లోని తీర ప్రాంతాల్లో కూడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజులు బీహ , హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఉత్తరాఖండ్, అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో రేపటి వరకు వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

**NSD**

**-------------------**

**TRUMP-TARIFF-RUSSIA**

రష్యా నుండి చమురు, గ్యాస్, యురేనియం దిగుమతి చేసుకునే దేశాలపై 100 శాతం ద్వితీయ శ్రేణి సుంకం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని అంతం చేయడానికి సహకరించని మాస్కో మొండితనం పట్ల తాను చాలా అసంతృప్తిగా ఉన్నానని అన్నారు.

**---------- BYTE DONALD TRUMP ---------**

అధ్యక్ష  భవనంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఉక్రెయిన్‌తో రష్యా శాంతి ఒప్పందం కుదుర్చుకోకపోతే ఈ శిక్షాత్మక సుంకం 50 రోజుల తర్వాత అమలులోకి వస్తుందని హెచ్చరించారు.

**NSD**

--------------------

**PM - KAMARAJ**

స్వాతంత్ర్య సమరయోధుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కె. కామరాజ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ముందంజలో ఉన్నారని అన్నారు. ఆయన ఉన్నత ఆదర్శాలు, సామాజిక న్యాయంపై అందరికీ స్ఫూర్తినిచ్చాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. కామరాజ్ - పూర్వపు మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తరువాత భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. జాతీయ రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. జాతికి ఆయన చేసిన సేవకు గుర్తింపుగా మరణానంతరం 1976లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది.

**NSD**

--------------------

**PM FAUJA SINGH**

మారథాన్ రన్నర్ - ఫౌజా సింగ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఫౌజా సింగ్ తన ప్రత్యేక వ్యక్తిత్వం, ఫిట్‌నెస్ అంశాల్లో దేశ యువతకు స్ఫూర్తినిచ్చారని, ఆయన అసాధారణ క్రీడాకారుడని మోదీ అభివర్ణించారు.

**NSD**

--------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**SHUKLA MP-I 15.07.2025**

**JAISHANKAR - SCO**

External Affairs Minister S Jaishankar will attend Shanghai Cooperation Organisation (SCO) Foreign Ministers' meeting at Tianjin city in

China today. Dr Jaishankar arrived in Beijing yesterday on a two-day visit to China. The Foreign Ministers will exchange views on SCO cooperation in various fields and major international and regional issues. The SCO grouping comprises 10 member states - India, China, Russia, Iran, Kazakhstan, Kyrgyzstan, Pakistan, Tajikistan, Uzbekistan and Belarus. China is the current chair of the SCO and is hosting the meetings of the grouping in that capacity. Dr Jaishankar is also expected to hold bilateral meetings on the sidelines of the SCO Foreign Ministers' Meeting.

Dr. Jaishankar held bilateral meeting with his Chinese counterpart Wang Yi in Beijing yesterday. External Affairs Minister underlined the need for cooperation on trans-border rivers, including resumption of provision of hydrological data by the Chinese side. He also took up restrictive trade measures and roadblocks to economic cooperation.

The External Affairs Minister highlighted the positive impact of peace and tranquility in the border for a smooth development in bilateral relationst.

**[S/B-JAISHANKAR-DEESCALATION-26 SECS]**

Delivering the opening remarks during a meeting with his Chinese counterpart Wang Yi in Beijing, Dr. Jaishankar said that India-China relations are gradually moving in a positive direction.

**[S/B-JAISHANKAR-CHINA-INDIA TIES-34 SECS]**

Dr Jaishankar also appreciated the Chinese side's cooperation for the resumption of the Kailash Manasarovar Yatra.

**MEA WEBSITE/NET/CB/0647**

**SHUKLA MP-I**
**15.07.2025**

**PREZ - ODISHA**

President Droupadi Murmu will attend 13th annual convocation of Ravenshaw University and lay the foundation stone for the redevelopment of three buildings of Ravenshaw Girls' High School at Cuttack in Odisha today. She is also scheduled to grace the birth anniversary celebration of Adikabi Sarala Das, a great Odia poet and scholar born in 15th Century and present the Kalinga Ratna Award for 2024 also at Cuttack. Security has

been beefed up ahead of the President's visit to Cuttack. President Murmu will wind up her Odisha visit today and return to Delhi this evening.

**CB/PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0404**

**SHUKLA MP-I 15.04.2025**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has issued red alert for rainfall over parts of Rajasthan and Chhattisgarh today. According to the IMD, extreme heavy rainfall is very likely at isolated places over Rajasthan and Chhattisgarh for the next two days. IMD also predicted heavy rainfall over Gangetic West Bengal and Jharkhand today. It added that heavy to very heavy rainfall is very likely at isolated places over Bihar, Himachal Pradesh, Odisha, Uttarakhand, Assam and Meghalaya.

Meanwhile, the weather agency also predicted hot and humid weather conditions in isolated pockets of Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Yanam, and Rayalaseema until tomorrow.

**VISHNU/0631**

**PM FAUJA SINGH**

Prime Minister Narendra Modi has condoled the passing of marathon runner Fauja Singh. In a social media post, Mr Modi said, Fauja Singh was extraordinary because of his unique persona and the manner in which he inspired the youth of India on a very important topic of fitness. The Prime Minister also called him an exceptional athlete with incredible determination and expressed his thoughts with Mr Singh's family.

**<><>BHANU/0940**

**RAJADURAI DP-I**

**15.07.2025**

**PM - KAMARAJ**

Prime Minister Narendra Modi today paid homage to Freedom Fighter and Former Chief Minister of Tamil Nadu K. Kamaraj on his birth anniversary. Mr Modi said, he was at the forefront of India’s freedom struggle and provided invaluable leadership in the formative years of the

country's journey after Independence. The Prime Minister remarked that his noble ideals and emphasis on social justice inspire everyone.

Born in 1903, Kamaraj served as Chief Minister of the erstwhile Madras State and later as President of the Indian National Congress. He played a pivotal role in national politics.

A champion of education, Kamaraj introduced free education and the mid-day meal scheme in schools. His birth anniversary is observed as Education Development Day in Tamil Nadu, honouring his enduring legacy.

In recognition of his service to the nation, he was posthumously awarded the Bharat Ratna, India's highest civilian honour, in 1976.

**<><>DIPENDRA/1059**

**AXIOM-4**

Indian astronaut Shubhanshu Shukla and three other crew members of Axiom-4 mission will return to earth today after spending 18 days at the International Space Station (ISS). They departed from the orbiting laboratory ISS yesterday onboard the SpaceX Dragon for approximately 22-hour journey to Earth. The splashdown is expected to take place off the coast of California in US at 3 pm IST today.

During his stay aboard the ISS, Mr Shukla conducted seven India-specific microgravity experiments, showcasing India's growing capabilities in space science and technology. These experiments are designed to generate critical data for future planetary missions and long-duration space habitation. On Sunday, NASA's Expedition Crew organised a traditional farewell ceremony for the Axiom-4 crew. Speaking at the farewell ceremony, Mr Shukla described his space journey as truly incredible.